# APTET – Paper- IIA– 2024

# (04.03.24_S2_Language_Telugu)

1. “Psychology is the science of behaviour and Experience”. – This definition is given by
    1. Pills bury
    2. Skinner
    3. Norman L. Munn
    4. Edwin G. Boring

    “ప్రవర్తన అనుభవాల శాస్త్రమే మనోవిజ్ఞానశాస్త్రమని” నిర్వచించినది
    1. పిల్స్‌బరి
    2. స్కిన్నర్
    3. నార్మన్ ఎల్. మన్
    4. ఎడ్విన్ జి. బోరింగ్

2. This statement is incorrect regarding growth
    1. Quantitative
    2. Functional
    3. Physical and Outer
    4. Stops on reaching maturity

    పెరుగుదలకు సంబంధించి సరికాని ప్రవచనం
    1. పరిమాణాత్మకము
    2. క్రియాత్మకం
    3. భౌతిక మరియు బాహ్య స్వరూపం
    4. పరిపక్వత చెందగానే ఆగిపోతుంది

3. According to Hurlock adolescence age is

    1. 10 or 12 years to 13 or 14 years age group
    2. 18 or 20 years to 30 or 32 years age group
    3. 06 years to 10 or 12 years age group
    4. 13 or 14 years to 18 years age group

    క్రింది వానిలో కౌమారదశ (హర్లాక్ ప్రకారం)

    1. 10 లేదా 12 సం॥ నుండి 13 లేదా 14 సం॥ వరకు
    2. 18 లేదా 20 సం॥ నుండి 30 లేదా 32 సం॥ వరకు
    3. 06 సం॥ నుండి 10 లేదా 12 సం॥ వరకు
    4. 13 లేదా 14 సం॥ నుండి 18 సం॥ వరకు

4. As per Piaget's theory, the problem solving capacity at this stage

    1. Sensory – Motor stage
    2. Pre – Operational stage
    3. Formal Operational stage
    4. Concrete Operational stage

    పియాజే సిద్ధాంతం ప్రకారం, సమస్యా పరిష్కార సామర్థ్యం ~~ఈ~~ దశలో పెంపొందుతుంది.

    1. ఇంద్రియ చాలక దశ
    2. పూర్వ ప్రచాలక దశ
    3. అమూర్త ప్రచాలక దశ
    4. మూర్త ప్రచాలక దశ

5. Psycho sexual development theory was proposed by

1. Sigmund Freud
2. Eric Ericson
3. Jean Piaget
4. Laurens Kohlberg

మనోలైంగిక వికాస సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది

1. సిగ్మండ్ ఫ్రాయిడ్
2. ఎరిక్ ఎరిక్సన్
3. జీన్ పియాజే
4. లారెన్స్ కోల్‌బర్గ్

6. What is the Second stage in the process of creativity according to the book 'Art of thought' written by Graham wallas

1. Preparation
2. Illumination
3. Verification
4. Incubation

గ్రహం వాల్లాస్ రచించిన 'ఆర్ట్ ఆఫ్ థాట్' గ్రంథంలో చెప్పబడిన సృజనాత్మకత ప్రక్రియలో రెండవ దశ

1. సన్నాహదశ
2. అంతర్‌దృష్టిదశ
3. నిరూపణదశ
4. గుప్తదశ

7. The theory of multiple intelligence was proposed by

   1. Spearman
   2. L.L. Thurstane
   3. Guilford
   4. H. Gardner

   బహుళ ప్రజ్ఞా సిద్ధాంతము ప్రతిపాదించినది

   1. స్పియర్‌మన్
   2. L.L. థర్‌స్టన్
   3. గిల్‌ఫర్డ్
   4. H. గార్డ్డెనర్

8. In this type of leadership, the opinions and feelings of group members are valued

   1. Authoritarian
   2. Leissez faire
   3. Democratic
   4. Sovereign

   సమూహంలోని సభ్యుల అభిప్రాయాలకు, భావాలకు విలువను ఇచ్చే నాయకత్వం రకం

   1. నిరంకుశ
   2. జోక్యరహిత
   3. ప్రజాస్వామ్య
   4. సార్వభౌమత్వ

9. The attribution of one’s own impulses or deficiencies to others is an example of this defense mechanisam

1. Sublimation
2. Repression
3. Regression
4. Projection

‘తనలోని ప్రేరకాలను లేదా లోపాలను ఇతరులకు ఆపాదించడం”. క్రింది రక్షకతంత్రానికి ఉదాహరణ

1. ఉదాత్తీకరణ
2. దమనం
3. ప్రతిగమనం
4. ప్రక్షేపణం

10. The number of mental abilities of intelligence as mentioned in the book “Primary mental abilities.” Written by LL. Thurstone are

థర్‌స్టన్ రచించిన “ప్రైమరీ మెంటల్ ఎబిలిటీస్” అనే గ్రంథంలో పేర్కొనబడిన మానసిక సామర్థ్యాల సంఖ్య

1. 2
2. 7
3. 8
4. 10

11. If the knowledge of elements in chemistry and arrangement of electrons is helpful to learn modern physics, this transfer of learning is related to

1. Theory of generalization
2. Theory of identical elements
3. Theory of Ideals
4. Theory of transposition

రసాయనశాస్త్రంలోని అంశాలు మరియు ఎలక్ట్రానుల గురించిన జ్ఞానము ఆధునిక భౌతికశాస్త్రం అభ్యసించేందుకు తోడ్పడితే, ఈ రకమైన అభ్యసన బదలాయింపుకు సంబంధించిన సిద్ధాంతం

1. సాధారణీకరణ సిద్ధాంతం
2. సమరూప అంశాల సిద్ధాంతం
3. ఆదర్శాల సిద్ధాంతం
4. సమగ్రాకృతి సిద్ధాంతం

12. These are the methods of learning concepts

a. Innovation

b. Through comparisons and differences

c. Through examples

d. Through words

1. only b

2. a, b & c

3. a, b, c & d

4. only a

ఇవి భావనలను అభ్యసించే పద్ధతులు

a. ఆవిష్కరణ

b. పోలికలు, భేదాల ద్వారా

c. ఉదాహరణల ద్వారా

d. పదాల ద్వారా

1. b మాత్రమే

2. a, b & c

3. a, b, c & d

4. a మాత్రమే

13. One of the following important aspect of Bruner's Instruction theory includes the three sequential methods – Enactive, Iconic and Symbolic

1. Motivation
2. Instructional order
3. Discovery learning
4. Intuitive thinking

ఈ క్రింద ఇవ్వబడిన బ్రూనర్ సిద్ధాంతంలోని ఒక ముఖ్య అంశం క్రియాత్మక, చిత్ర - ప్రతిమ, ప్రతీకాత్మక క్రమశ్రేణి పద్ధతులను కలిగి ఉంటుంది.

1. ప్రేరణ
2. బోధనక్రమం
3. ఆవిష్కరణ అభ్యసనం
4. అంతర్బుద్ధి చింతన

14. Chandu takes 9 trails to learn 10 meaningless words. After one week he takes 6 trails to learn the same. Chandu's saving score is

చందు 10 అర్థ రహిత పదాలను 9 ప్రయత్నాలలో నేర్చుకున్నాడు. వారం తరువాత మరలా అవే పదాలను 6 ప్రయత్నాలలో నేర్చుకున్నాడు. చందు పొదుపు గణన

1. 50
2. 33.3
3. 25
4. 10

15. "Learning is the modification of behaviour through experience and training" is stated by

1. Crow and Crow
2. Skinner
3. Gates
4. Smith

'అభ్యసనం అంటే అనుభవం ద్వారా, శిక్షణ ద్వారా జీవి ప్రవర్తనలో జరిగే పరివర్తన అని చెప్పినవారు

1. క్రో అండ్ క్రో
2. స్కిన్నర్
3. గేట్స్
4. స్మిత్

16. This social factor does not influence students learning

1. Stress
2. Heredity
3. Social maturity
4. Discrimination

క్రింది వానిలో విద్యార్థుల అభ్యసనాన్ని ప్రభావితం చేసే సాంఘిక కారకం కానిది

1. ఒత్తిడి
2. అనువంశికత
3. సాంఘిక పరిపక్వత
4. వివక్షత

17. The law of learning underlying the principles of innovation, frequency and repetition is

1. Law of Readiness
2. Law of effect
3. Law of exercise
4. Law of Proximity

నవ్యత, తరుచుదనం, పునర్వర్తిత సూత్రాలు అంతర్లీనంగా ఉన్న అభ్యసన సూత్రం

1. సంసిద్ధతా నియమం
2. ఫలిత నియమం
3. అభ్యాస నియమం
4. సామీప్యతా నియమం

18. Regarding motivation this statement is incorrect.

1. Motivation is the high way to learning
2. Motivation inhibits learning speed
3. Motivation is a process that leads to a destination
4. Motivation depends on the needs of the individual

ప్రేరణకు సంబంధించి సరియైనది కాని ప్రవచనం

1. ప్రేరణ అభ్యసనానికి రాచబాట
2. ప్రేరణ అభ్యసన వేగాన్ని నిరోధిస్తుంది
3. ప్రేరణ గమ్యం వైపు నడిపించే ప్రక్రియ
4. ప్రేరణ వ్యక్తి అవసరాలతో ముడిపడి ఉంటుంది

19. The domain that involves the assessment of achievement

1. Cognitive domain
2. Affective domain
3. Psychomotor domain
4. Social domain

నిష్పాదనను మదింపు చేయడంలో ఇమిడియున్న రంగం

1. జ్ఞానాత్మకరంగం
2. భావావేశరంగం
3. మానసికచలనాత్మక రంగం
4. సాంఘిక రంగం

20. The first stage in the five stages of perception process

1. Selecting certain stimuli
2. Receiving stimuli
3. Respond
4. Organization

ప్రత్యక్ష ప్రక్రియలోని ఐదు దశలలో మొదటి దశ

1. ఉద్దీపన ఎన్నిక
2. ఉద్దీపనల స్వీకరణ
3. ప్రతిస్పందన
4. నిర్వహణ

21. According to Herbart, First step in lesson plan

1. Presentation
2. Plan
3. Preparation
4. Association

హెర్బార్ట్ ప్రకారం పాఠ్యపథకంలో మొదటి సోపానం

1. సమర్పణ
2. ప్రణాళిక
3. సన్నాహం
4. సంసర్గం

22. According to RTE – 2009 out of School children age is

1. 3 – 10 years
2. 6 – 14 years
3. 6 – 18 years
4. 3 – 18 years

RTE – 2009 ప్రకారం బడి బయట పిల్లలుగా ఈ వయస్సు వారిని పరిగణిస్తారు.

1. 3 - 10 సం॥
2. 6 - 14 సం॥
3. 6 - 18 సం॥
4. 3 - 18 సం॥

23. The term "Learning Disability" was introduced by

1. Kirk
2. Parkar
3. Jhonson
4. Marland

'అభ్యసన వైకల్యం' అనే భావనను పరిచయం చేసినది

1. కిర్క్
2. పార్కర్
3. జాన్సన్
4. మార్లాండ్

24. One of the following is not related to 'OERs'

ఈ క్రింది వానిలో 'OERs' కి చెందనిది

1. Re - use
2. Re - vise
3. Re - verse
4. Re – mix

25. Guidance for a student to choose a suitable career after completing his degree

1. Personal
2. Vocational
3. Educational
4. Directive

ఒక విద్యార్థి తన డిగ్రీ పూర్తి చేసిన తర్వాత తగిన వృత్తి ఎంపిక కొరకు కావలసిన మార్గదర్శకత్వం

1. వ్యక్తిగత
2. ఔద్యోగిక
3. విద్యాసంబంధిత
4. నిర్ధేశిక

26. Possible disability due to 'Turner syndrome'

1. Hearing impairment
2. Blind
3. Dwarfism
4. Learning Disability

'టర్నర్ సిండ్రోమ్' వల్ల అవకాశం వుండే వైకల్యం

1. శ్రవణ వైకల్యం
2. దృష్టి వైకల్యం
3. మరుగుజ్జుతనం
4. అభ్యసన వైకల్యం

27. 1 Byte =

1 బైట్ విలువ =

1. 1024 Bits
2. 1048 Bits
3. 64 Bits
4. 8 Bits

28. This committee has proposed to rename MHRD as (MoE) 'Ministry of Education'

1. Modaliar
2. Kothari
3. NEP - 1986
4. Kasturirangan

MHRD పేరును 'విద్యా మంత్రిత్వ శాఖ'గా మార్చమని సిఫార్సు చేసిన కమిటీ

1. మొదలియార్
2. కొఠారీ
3. NEP - 1986
4. కస్తూరీ రంగన్

29. The objective of 'Fit India' programme is

1. Research
2. Enhance of attendance
3. Physical Health
4. Readiness for exams

'ఫిట్ ఇండియా' కార్యక్రమ ఉద్దేశం

1. పరిశోధన
2. హాజరు పెంపుదల
3. శారీరక ఆరోగ్యం
4. పరీక్షలకు సన్నద్ధత

30. First National Education policy was Formulated in India in this year

భారతదేశంలో మొట్టమొదటి జాతీయ విద్యా విధానాన్ని రూపొందించిన సంవత్సరం

1. 1986
2. 1978
3. 2020
4. 1968

31. కష్టపెట్టబోకు కన్నతల్లి మనస్సు
నష్టపెట్టబోకు నాన్నపనులు
తల్లిదండ్రులన్న దైవసన్నిభులురా
లలితసుగుణజాల! తెలుగుబాల!

దైవసన్నిభులు అనే మాటకు అర్థం

1. మనుషులు
2. దైవంతో సమానమైన వారు
3. దేవుళ్ళ కన్నా గొప్పవారు
4. రాక్షసులు

32. కష్టపెట్టబోకు కన్నతల్లి మనస్సు
నష్టపెట్టబోకు నాన్నపనులు
తల్లిదండ్రులన్న దైవసన్నిభులురా
లలితసుగుణజాల! తెలుగుబాల!

లలిత సుగుణ జాల.. అనే మాటకు అర్థం

1. లలిత గుణవంతురాలు
2. మంచి గుణాలు ఉన్నవారు
3. చెడు గుణాలు ఉన్నవారు
4. లలిత దుర్మార్గురాలు

33. 1930- 38 మధ్య భారత జాతీయతా వాదములకు అత్యంత ముఖ్యమైనదే కాక, గరిష్ఠస్థాయికి చేరిన కాలం. 1930 సం॥లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహమునకు పిలుపు నిచ్చెను. ఉప్పు తయారు చేయరాదు అనే నిబంధనలను ధిక్కరించి లక్షలకొలది జాతీయవాదులు సముద్ర ప్రాంతములకు యాత్రలుగా పోయి ఉప్పు తయారీ ప్రారంభించారు. దానిని 'దండియాత్ర' లేదా 'దండి సత్యాగ్రహము' అని అంటారు. బ్రిటిష్ వారు వేలకొలది జాతీయవాదులను అరెస్టు చేసి జైళ్ళు ఖాళీ లేకపోవుటచే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించి వాటిలో సత్యాగ్రహియులను బంధించారు.

బ్రిటిష్ వారు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడానికి కారణం

1. ఉపాధ్యాయుల నైపుణ్యాలు పెంచడానికి
2. భారతదేశ విద్యా విధానానికి నష్టం కలిగించుటకు
3. విద్యార్థులకు ఆనందం కలిగించడానికి
4. జాతీయ వాదులను బంధించడానికి

34. 1930- 38 మధ్య భారత జాతీయతా వాదములకు అత్యంత ముఖ్యమైనదే కాక, గరిష్ఠస్థాయికి చేరిన కాలం. 1930 సం॥లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహమునకు పిలుపు నిచ్చెను. ఉప్పు తయారు చేయరాదు అనే నిబంధనలను ధిక్కరించి లక్షలకొలది జాతీయవాదులు సముద్ర ప్రాంతములకు యాత్రలుగా పోయి ఉప్పు తయారీ ప్రారంభించారు. దానిని 'దండియాత్ర' లేదా 'దండి సత్యాగ్రహము' అని అంటారు. బ్రిటిష్ వారు వేలకొలది జాతీయవాదులను అరెస్టు చేసి జైళ్ళు ఖాళీ లేకపోవుటచే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించి వాటిలో సత్యాగ్రహియులను బంధించారు.

దండి సత్యాగ్రహం అంటే

1. భారతీయులపై బ్రిటిష్ వారు చేసిన దమన కాండ
2. బ్రిటిష్ వారిపై భారతీయులు చేసిన దండయాత్ర
3. భారతీయులు స్వయంగా ఉప్పు తయారు చేసుకునే ఉద్యమం
4. బ్రిటిష్ వారి నియమాలకు తల ఒగ్గి భారతీయులు చేసిన ఉద్యమం

35. ఒక పద్యంలో గాని పద్య పాదంలో గాని, వాక్యంలో గాని ఒకటి లేదా అంతకంటే ఎక్కువ హల్లులు పునరావృత్తమయితే

1. వృత్త్యను ప్రాసాలంకారం
2. ఛేకాను ప్రాసాలంకారం
3. లాటాను ప్రాసాలంకారం
4. రూపకాలంకారం

36. "శరీరం, మేను, దేహం" ఈ పదాలకు సరియైన పర్యాయపదాన్ని గుర్తించండి.

1. వడలు
2. ఒడలు
3. పడవ
4. కడవ

37. "ఆంధ్రవైభవం" పాఠ్యాంశ ఇతివృత్తం

1. తల్లిప్రేమ
2. రాష్ట్రకీర్తి
3. కష్టజీవుల శ్రమ
4. సామాజిక స్పృహ

38. "మొలక, జలము, రక్తము" ఈ పదాలకు సరియైన నానార్థపదం గుర్తించండి.

1. అంకురం
2. అంకుశం
3. బతుకు
4. గతుకు

39. అజ్ఞానమనే అంధకారమును ఛేదించువాడు - వ్యుత్పత్త్యర్థ పదం

1. జ్ఞాని
2. గురువు
3. శిష్యుడు
4. అజ్ఞాని

40. "యజ్ఞము" ప్రకృతి పదానికి వికృతి

1. జనము
2. జన్నము
3. జగడం
4. జారుట

41. "తప్పించుకోవడానికి వీలులేని పరిస్థితి" ఈ అర్థమిచ్చే జాతీయ పదం

1. స్నేహ హస్తాలు
2. కబంధహస్తాలు
3. ఆపన్న హస్తాలు
4. రిక్త హస్తాలు

42. 'ఆత్రేయ' అసలు పేరు

1. రాచకొండ విశ్వనాథశాస్త్రి
2. బాలా త్రిపుర సుందరమ్మ
3. జంధ్యాల పాపయ్యశాస్త్రి
4. కిళాంబి వెంకట నరసింహాచార్యులు

43. భావ పరంపరను ఆస్వాదించడంతో బాటు ప్రకృతి నుండి పాఠాలను నేర్చుకుంటూ మానవీయతను మేల్కొల్పడం ఈ పాఠం ఉద్దేశం

1. ధర్మబోధ
2. హరివిల్లు
3. ఆత్మకథ
4. తీర్పు

44. "ర" గణములో ఉండే గురులఘువులు

1. U U U
2. U I U
3. I I U
4. U I I

45. "భరత + ఉర్వర" కలిపితే ఏ సంధి అవుతుంది.

1. అత్వసంధి
2. గుణసంధి
3. సవర్ణదీర్ఘసంధి
4. సంధికార్యం జరగదు

46. "అన్య పదార్థ ప్రాధాన్యం కలిగినది"

1. బహుపద ద్వంద్వ సమాసం
2. బహువ్రీహి సమాసం
3. ద్విగు సమాసం
4. ద్వంద్వ సమాసం

47. "సూర్యాత్మజ" - పదానికి అర్థం

1. యమునానది
2. గంగానది
3. గోదావరి
4. కృష్ణానది

48. చిత్రగ్రీవం గెంతుతూ వెళ్ళింది. ఇది ఏ వాక్యం

1. శత్రర్థక వాక్యం
2. ఛేదర్థక వాక్యం
3. అప్యర్థక వాక్యం
4. క్త్వార్థక వాక్యం

49. "నేను తిరుపతికి వెళతాను" అని అమ్మ అన్నది.
ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చగా

1. తాను తిరుపతికి వెళతానని అమ్మ అన్నది
2. తాను తిరుపతికి వెళ్ళబోనని అమ్మ అన్నది
3. మనము తిరుపతికి వెళదామని అమ్మ అన్నది
4. తాను తిరుపతికి వెళ్ళనని అమ్మ అన్నది

50. "తొలి తెలుగు నవల"

1. మను చరిత్ర
2. రాజశేఖర చరిత్ర
3. కాశీయాత్ర చరిత్ర
4. యయాతి చరిత్ర

51. 'మున్నుడి' అని దీనిని అంటారు.

1. వచనము
2. పీఠిక
3. గద్యము
4. వ్యాసం

52. శ్రీవేంకటేశ్వరస్వామిని స్తుతిస్తూ సంకీర్తనలు రచించి స్వామికే అంకితమిచ్చిన వాగ్గేయకారుడు

1. వరదయ్య
2. త్యాగయ్య
3. క్షేత్రయ్య
4. అన్నమయ్య

53. శారదరాత్రులుజ్జ్వల లసత్తర తారకహార పంక్తులం
ఈ పద్య పాదం

1. మత్తేభం
2. ఉత్పలమాల
3. శార్దూలం
4. చంపకమాల

54. చారువాక శతక కర్త

1. బలరామకృష్ణ
2. శ్రీరామకృష్ణ
3. రామకృష్ణ
4. కృష్ణమాచార్య

55. సూత్రంలో చెప్పిన వ్యాకరణ కార్యం కొన్ని సందర్భాలలో నిత్యంగా, కొన్ని చోట్ల నిషేధంగా, మరికొన్ని చోట్ల వికల్పంగా, కొన్ని సందర్భాలలో అన్యవిధంగా జరగడం

1. బాధితం
2. బాహుళకం
3. బాధాకరం
4. బహుళం

56. ఏనుగుల వీరాస్వామి రచన

1. రష్యాలో స్నేహయాత్ర
2. కాశీయాత్రా చరిత్ర
3. నవభారతి
4. తెలుగుభాషా చరిత్ర

57. పద్య పాదంలో రెండవ అక్షరాన్ని ఏమంటారు?

1. ప్రాస
2. యతిమైత్రి
3. మైత్రి
4. రగడ

58. క్రింది వానిలో వ్యతిరేకార్థక క్రియా పదం

1. నడిస్తే
2. నడవక
3. నడుస్తూ
4. నడిచి

59. "ఉత్తమ పురుష"కు సంబంధించిన సర్వనామ పదాలు

1. అతడు, ఆమె
2. నీవు, మీరు
3. నేను, మేము
4. అది, ఇది

60. చతుర్థీ విభక్తి ప్రత్యయాలు

1. అందు(న్), న(న్)
2. వలన(న్), కంటె(న్), పట్టి
3. చే, చేత, తో, తోడ
4. కొఱకు(న్), కై

61. Read the following conversation

A: I have my final examination today

B: All the best

The intention of B in the above conversation is

1. to offer some advice
2. to express thankfulness
3. to curse A
4. to express good wishes

62. You are offered a cup of coffee. You want to accept the offer.

How would you accept the offer politely.

Choose your answer from the following.

1. I hope everything goes well.
2. Thanks a lot!
3. All the best
4. Same to you!

63. Choose the option that is a formal salutation for the formal invitation.

1. Hi there,
2. Dear (recipient's name)
3. Hello,
4. To whom it may concern

64. The significance of the title in a short poem is

1. titles are optional
2. titles distract context and insight
3. titles are used in longer poems
4. titles provide context and insight

65. Choose the correctly punctuated sentence.

1. Father said, Do you have a pair of old shoes.
2. Father said, “Do you have a pair old shoes?”
3. “Father said”, “do you have a pair of old shoes.”
4. Father said, “do you have a pair of old shoes?”

66. <u>Both</u> (A)/ <u>he and you</u> (B)/ <u>must attend</u> (C)/ <u>the function</u> (D).

Choose the part that has a grammatical error

1. A
2. B
3. C
4. D

67. Choose the suffix that suits to get the noun form of the word ‘honest’

1. ly
2. y
3. ness
4. lly

68. The word ‘masterpiece’ has stress on:

1. the second syllable
2. the third syllable
3. the second and the third syllable
4. the first syllable

69. Choose the meaning of the idiom "took by surprise."

1. taking part in an event.
2. happens when you are not expecting
3. to be a part of
4. for a very long duration

70. After a very spell of heat, the weather is _____ at last.

Choose the phrase that fits the blank.

1. looking into
2. look in
3. look after
4. looking up

71. Choose the mis-spelt word out of the given options.

1. apologies
2. communal
3. conviction
4. impression

72. Choose the option that can be used as a one-word substitute for "a branch of philosophy that studies the principles of beauty in art".

Choose the antonym of the word 'freak'

1. epistle
2. aesthetics
3. agnostic
4. prodigy

73. A light <u>convulsion</u> passed over it but it did not stir.

Choose the synonym of the word ‘convulsion’.

1. composure
2. shiver
3. tranquility
4. equanimity

74. His mother thought Albert was <u>freak</u>.

Choose the antonym of the word ‘freak’

1. rarity
2. mutant
3. deviant
4. normal

75. Choose the sentence in which the articles are properly used.

1. The more he drank, the better he felt.
2. He was able to capture such the large tiger.
3. I’ll give him the good beating!
4. He had never carried an sword.

76. He is trying to adapt himself ______ the regrettable occasion.

Choose the word that fits the blank.

1. with
2. by
3. to
4. of

77. I ______ cut my hair every month.

Choose the correct option that fits the blank.

1. has to
2. has too
3. have to
4. had to

78. Choose the pair of sentences that can be written as a single sentence using the word ‘if’

1. Don’t tease the dog. It’ll bite you.
2. I was going to college. I saw a snake.
3. He woke up late. She is a doctor.
4. They are late. I like sweets.

79. She asked me, “When are we going to leave?”

Choose the reported speech of the sentence above.

1. She told me to leave this place.
2. She asked me why are we going to leave.
3. She asked me when are they going to leave.
4. She asked me when we were going to leave.

80. Choose the sentence in passive voice.

1. The house was built in the middle of the nineteenth century.
2. We lived in our ancestral house.
3. Mine was a very secure childhood.
4. I had three close friends in my childhood.

81. Twenty percent of the sum ________ given to the children's hospital.

Choose the option that fits the blank.

1. are
2. have
3. was
4. were

82. The meeting which was held in the town hall was a great success.

The above sentence has

1. a defining relative clause.
2. a non-defining relative clause
3. a noun clause
4. a conditional clause

83. When Nick was born, his father was <u>so</u> shocked that he left the hospital room to vomit.

In the above sentence the word. 'so' is

1. a preposition
2. a linker
3. an adverb
4. a conjunction

84. Imagine having no legs to kick pebbles down the street, to walk or run, to <u>bicycle</u> or skateboard.

In the above sentence, the word 'bicycle' is

1. a verb
2. a noun
3. a common noun
4. an adjective

85. I have read the book and returned it to the library.

This is:

1. a simple sentence
2. a compound sentence
3. a complex sentence
4. a compound complex sentence.

86. I understand your problems; ______, I can't help you.

Choose the linking word that fits in the blank.

1. so
2. though
3. although
4. however

87. Victoria was dressed ______ colours.

Choose the correct preposition that fits the blank.

1. in
2. with
3. by
4. on

88. Shall I make a cup of coffee for you?

The above sentence indicates:

1. advice
2. offer
3. making a request
4. expressing possibility

89. Read the following passage

Don Quixote the knight found 30 – 40 windmills. He mistook them for giants. He was so found of adventure that he decided to fight them. He wanted to make a lot of money by defeating them. Sancho Panza, his loyal squire, tried to warn him that they were only windmills but he didn’t pay any attention.

Don Quixote mistook the windmills for:

1. Giants
2. Dragons
3. Castles
4. Bandits

90. Read the following passage.

Don Quixote the knight found 30 – 40 windmills. He mistook them for giants. He was so found of adventure that he decided to fight them. He wanted to make a lot of money by defeating them. Sancho Panza, his loyal squire, tried to warn him that they were only windmills but he didn’t pay any attention.

Don Quixote decided to fight the windmills:

1. To impress Sancho Panza
2. To prove his loyalty to his squire
3. To make a lot of money
4. Because he was fond of adventure

91. బసవా! బసవా! బసవా! వృషాధిపా! అనే మకుటంతో వచ్చిన శతకం

1. వృషోత్సర్జన పురాణం
2. వృషాధిప ప్రబంధము
3. వృషోత్సర్జన శతకం
4. వృషాధిప శతకం

92. రెడ్డిరాజుల ఆస్థానంలో ఉన్న ఎఱ్ఱన కాలం

1. 11వ శతాబ్దం
2. 13వ శతాబ్దం
3. 14వ శతాబ్దం
4. 15వ శతాబ్దం

93. శబ్దాలంకారాలతో తెలుగునేలలోని భక్తుల జిహ్వాపై చిరకాలం నిలిచిన సహజ కవి

1. మారన
2. ఎఱ్ఱన
3. సోమన
4. పోతన

94. 'అభినవదండి' అనే బిరుదు ఉన్న కవి

1. మారన
2. మూలఘటిక కేతన
3. బద్దెన
4. గోనబుద్ధారెడ్డి

95. కొఱవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలోని ఇతివృత్తం

1. గోపరాజు ఆత్మకథ
2. సింహాల కథలు
3. భోజరాజు విక్రమార్కుడి సింహాసనాన్ని ఎక్కేటప్పుడు సాలభంజికలు చెప్పిన కథలు
4. అక్బర్ బీర్బల్ కథలు

96. 'శుచిముఖి' - ప్రభావతీ ప్రద్యుమ్నంలో ఒక పాత్ర. ఇది

1. నాయిక
2. ఒక పక్షి
3. ఒక జంతువు
4. అప్సరస

97. అష్టదిగ్గజాలలో కల్పిత కథా వస్తువుతో కావ్యరచన చేసిన వారు

1. అయ్యలరాజు రామభద్రుడు
2. పింగళి సూరన
3. అల్లసాని పెద్దన
4. నంది తిమ్మన

98. ఛందోనియమాలకు భంగం కలగకుండా ఆధునిక ఇతివృత్తాన్ని స్వీకరించి రచన కొనసాగిస్తే దానిని ఈ ప్రక్రియ అనవచ్చు.

1. ప్రాచీన పద్యం
2. ఆధునిక పద్యం
3. మధ్యయుగ పద్యం
4. అధిక్షేప పద్యం

99. 'కన్యాశుల్కం' నాటక రచయిత

1. సి. నారాయణరెడ్డి
2. నాయని సుబ్బారావు
3. రాయప్రోలు సుబ్బారావు
4. గురజాడ అప్పారావు

100. మాండలికాల విషయంలో మధ్యమండలం అంటే

1. మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలు
2. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు
3. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు
4. ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు జిల్లాలు

101. 'ఆంధ్రపండిత భిషక్కుల భాషాభేషజము' గ్రంథ రచయిత

1. గిడుగు సీతాపతి
2. గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు
3. జయంతి రామయ్య పంతులు
4. గురజాడ వేంకట అప్పారావు

102. ధాత్వాదులకు ధాతువులు చేరి
విలక్షణమైన అర్థాన్ని బోధించే రూపాలు

1. జాతీయాలు
2. శబ్దపల్లవాలు
3. నిష్పన్న రూపాలు
4. అనేకార్థ పదాలు

103. ట, డ వర్ణాలు -

1. మూర్ధన్య కంపితములు
2. తాలవ్య కంపితములు
3. దంత మూలీయ నాదములు
4. మూర్ధన్య స్పర్శములు

104. 'వాక్యం రసాత్మకం కావ్యం'
అని నిర్వచించిన ఆలంకారికుడు

1. ఆనంద వర్ధనుడు
2. భోజుడు
3. కుంతకుడు
4. విశ్వనాథుడు

105. చతుర్వర్గ వ్యుత్పత్తిని కావ్య ప్రయోజనంగా చెప్పిన ఆలంకారికుడు

1. ఆనందవర్ధనుడు
2. భామహుడు
3. మమ్మటుడు
4. క్షేమేంద్రుడు

106. కావ్య హేతువులలో ఒకటైన ప్రతిభను కాణే అనే పాశ్చాత్య పండితుడు ఇలా అన్నాడు.

1. సబ్‌లైమ్

2. ఇమాజినేషన్

3. ప్రిపోజిషన్

4. హెలూసినేషన్

107. భోగినీదండకం, వీరభద్ర విజయం రాసిన కవి కాలం

1. 15వ శతాబ్దం

2. 14వ శతాబ్దం

3. 12వ శతాబ్దం

4. 16వ శతాబ్దం

108. దుష్యంతుడి మాటలు విని కలత చెందిన శకుంతల రాజుకు హితోపదేశం చేయడమే ఈ పాఠం నేపథ్యం

1. ఆత్మకథ

2. ధర్మబోధ

3. తీర్పు

4. హరివిల్లు

109. గ్రామ పరిస్థితులను గూర్చి తెలపడమే ఈ పాఠం ఉద్దేశం

1. మాతృభావన

2. ధన్యుడు

3. మాణిక్యవీణ

4. జానపదుని జాబు

110. కానీ సోదరా! మనిషి మాలిన్యాన్ని ఇన్ని నులివెచ్చని కన్నీళ్ళతో కడిగి శుభ్రం చేయలేక పోయాం - చిరమాలిన్యంలోని ఈ భావాలు ఎవరివి

1. దేవిప్రియ
2. గుఱ్ఱం జాషువా
3. పైడి తెరేష్‌బాబు
4. డా॥ సి.వి. సుబ్బన్న

111. సాధారణ గృహిణి రూపంలో పార్వతీదేవి కనిపించిన పాఠం

1. వెన్నెల
2. మాణిక్యవీణ
3. భిక్ష
4. మాతృభావన

112. తెలుగుసాహితీవనంలో రామాయణ రచనతో పద్యాలనే మల్లెల పరిమళాలను వెదజల్లి చిరకీర్తిని మూటగట్టుకున్న కవయిత్రి

1. ఆతుకూరి మొల్ల
2. రంగాజమ్మ
3. ముద్దుపళని
4. తరిగొండ వెంబమాంబ

113. "చదువు విశిష్టత" ఇతివృత్తంగా గల పాఠం

1. మర్రిచెట్టు
2. చిన్ని శిశువు
3. అక్షరం
4. హితోక్తులు

114. గజల్ ప్రక్రియలో అంత్య ప్రాసతో పాటు, కవి 'నామముద్ర' ఉంటుంది. దీన్ని ఏమంటారు?

1. రాగాలాపన
2. తఖల్లస్
3. మత్లా
4. మక్తా

115. ఎలుక ఆహారం అన్వేషించడానికి బయలుదేరింది.
గీతగీసిన పదానికి అర్థం

1. కలవడానికి
2. వెళ్ళిపోవడానికి
3. వెతకడానికి
4. కృంగిపోవడానికి

116. "అజ్ఞుడు, నీచుడు" ఏ పదానికి పర్యాయపదాలు

1. తెలివైనవాడు
2. బద్ధకస్తుడు
3. పామరుడు
4. పండితుడు

117. "ఇల్లు, వస్త్రం, కాపురం" పదాలు ఏ పదానికి నానార్థపదాలు

1. జ్ఞానం
2. ప్రవాహం
3. వాసం
4. రంధ్రం

118. సర్వభూతాల పట్ల స్నేహం గలవాడు. వ్యుత్పత్త్యర్థ పదం

1. పవనజుడు
2. ఈశ్వరుడు
3. తాపసుడు
4. మిత్రుడు

119. భిక్ష పాఠ్యభాగ కవి శ్రీనాథుడు. గీతగీసిన పదానికి వికృతి

1. పుణ్యం
2. కావ్యం
3. బిచ్చం
4. కుడ్యం

120. "అగస్త్యభ్రాత" - ఈ జాతీయాన్ని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో గుర్తించండి

1. అమోఘమైనదీక్ష గలిగిన వాడు
2. పేరు ప్రఖ్యాతులు గలవాడని చెప్పునపుడు
3. శత్రువులు లేకపోవడమని చెప్పినపుడు
4. పేరు తెలియని వారి గురించి చెప్పేటప్పుడు

121. కింది వానిలో జాతీయం కానిదాన్ని గుర్తించండి.

1. విద్యాధికులు
2. నీరు కారిపోవడం
3. గుండెలు బరువెక్కడం
4. కనువిప్పు

122. “కొనేటప్పుడు నల్లగా

తినేటప్పుడు ఎర్రగా

పారేసేటప్పుడు తెల్లగా” - ఇది ఒక

1. పొడుపుకథ
2. జాతీయం
3. సామెత
4. నుడికారం

123. కొఱకున్, కై, (కోసం) ప్రత్యయాలు గల విభక్తి

1. ప్రథమా విభక్తి
2. చతుర్థీ విభక్తి
3. సప్తమీ విభక్తి
4. షష్ఠీ విభక్తి

124. ఆ, ఈ, ఏ అను త్రికములు

1. గుణములు
2. వృద్ధులు
3. సర్వనామాలు
4. క్రియావిశేషణాలు

125. “గుడోపల న్యాయం” అనేది కింది వాక్యాలలో దేనికి చెందినది

1. పులిని చూచి నక్క వాత బెట్టుకొన్నట్లు
2. బావిలో కప్ప
3. ఏనుగు మింగిన వెలగపండు లాగున
4. బెల్లం కొట్టిన రాయి అన్నట్లు

126. “నీటిలో పడిన తేలు తేలుతుందా” ఈ వాక్యంలోని అలంకారం

1. యమకాలంకారం
2. వృత్త్యను ప్రాసాలంకారం
3. లాటానుప్రాసాలంకారం
4. ఛేకాను ప్రాసాలంకారం

127. వాక్యంలో కర్తకు తృతీయా విభక్తి, కర్మకు ప్రథమా విభక్తి వస్తే అది

1. కర్తరి వాక్యం
2. కర్మణి వాక్యం
3. అకర్మక వాక్యం
4. ప్రేరణార్థక వాక్యం

128. ‘ద్రుతము’ అనగా

1. ‘ర’ కారము
2. ‘న’ కారము
3. ‘ద’ కారము
4. ‘మ’ కారము

129. గోడ, మేడ, అయ్య, అమ్మ ఈ పదాలు

1. ద్రుతప్రకృతికములు
2. ద్రుతములు
3. కళలు
4. సంస్కృత సమములు

130. వాక్య నిర్మాణంలో ఏకవచనంలో అమహత్తుతో బహువచనంలో మహత్తుతో చేరే పదాలు

1. స్త్రీలను సంబోధించే పదాలు
2. పురుషులను సంబోధించే పదాలు
3. పశుపక్ష్యాదులను సంబోధించే పదాలు
4. జడ పదార్థాలను సంబోధించే పదాలు

131. తుది వర్ణమునకు ముందు వర్ణము

1. ఆదేశం
2. ఆగమం
3. ఉపధ
4. తపరకరణం

132. గంగన్న తన కుటుంబాన్ని తలుచుకుంటూ బాధపడుతున్నాడు. ఇది ఏరకమైన వాక్యం.

1. క్త్వార్థకం
2. శత్రర్థకం
3. చేదర్థకం
4. అప్యర్థకం

133. తెలుగుభాషలో లింగ నిర్ణయం

1. శబ్దాన్ని ఆశ్రయించి ఉంటుంది
2. అర్థాన్ని ఆశ్రయించి ఉంటుంది
3. ప్రకరణమును ఆశ్రయించి ఉంటుంది
4. సందర్భాన్ని బట్టి ఉంటుంది

134. 'మ' గణంలో అన్నీ గురువులే ఉంటాయి. ఇది

1. సత్యం
2. అసత్యం
3. అసంబద్ధం
4. పాక్షికసత్యం

135. కొత్త శ్యామల కామశాస్త్రి రచించిన ఆంధ్ర వాచస్పత్యము - ఒక

1. ఇతిహాసం
2. వచన రచన
3. పద్య కావ్యం
4. నిఘంటువు

136. ఎరుగను నే గణ విభజన

లెరుగను యతి ప్రాసలనగ నేవియొ తల్లీ!

ఎరుగుదు నీ పదముల నొరుగుట

ఎరుక పడంగచెప్పు, విద్యలెల్లను నాకున్!

ఈ పద్యంలో కవి

1. సరస్వతి దేవిని ప్రార్థిస్తున్నాడు
2. లక్ష్మి దేవిని ప్రార్థిస్తున్నాడు
3. పార్వతిని ప్రార్థిస్తున్నాడు
4. మాతృ వందనం చేస్తున్నాడు.

137. "ప్రతి దినము సూర్యుడు ఉదయిస్తాడు" ఈ వాక్యంలో అవ్యయం

1. దినము
2. ప్రతి
3. సూర్యుడు
4. ఉదయిస్తాడు

138. సంధి జరుగునప్పుడు మొదటి పదం చివరి హల్లు, రెండవ పదం మొదటి హల్లుతో కలవడం

1. ద్విత్వము
2. సంయుక్త
3. సంశ్లేష
4. ద్రుతము

139. డింగ్ - డాంగ్ వాదాన్ని ప్రతిపాదించినవారు

1. మాక్స్‌ముల్లర్
2. సైమన్ పాటర్
3. సపీర్
4. హాకెట్

140. ప్రభుత్వ కార్యాలయాల్లో పని తెలుగులోనే సాగాలని, సచివాలయ స్థాయి నుంచి ప్రభుత్వ ఉత్తర్వులు కూడా తెలుగులోనే రావాలని ఉత్తర్వులు జారీ చేయబడిన సంవత్సరం

1. 1989
2. 1988
3. 1987
4. 2014

141. భాషా నైపుణ్యాలలో ఎక్కువ కష్టంతో కూడుకొన్నది

1. శ్రవణం
2. భాషణం
3. పఠనం
4. లేఖనం

142. ముఖ భంగిమల్లో, కరచరణాల ద్వారా అభినయించేది ఏది

1. వాచికాభినయం
2. ఆంగికాభినయం
3. ముఖాభినయం
4. ఆంగిక, ముఖాభినయం

143. ఒక సంవత్సర కాలంలో మొత్తం పాఠ్యాంశాలను బోధించడానికి తయారు చేసే ప్రణాళిక

1. యూనిట్ ప్రణాళిక
2. పాఠ్యప్రణాళిక
3. వార్షిక ప్రణాళిక
4. ప్రణాళిక

144. పాఠ్యప్రణాళిక అవసరం లేనిది

1. పద్యం
2. గద్యం
3. వ్యాకరణం
4. సహపాఠ్యకార్యకలాపాలు

145. పాఠ్య బోధనా కార్యక్రమంతో పాటు పాఠశాలలో నిర్వహించే ఇతర విద్యా సంబంధ కార్యకలాపాలు

1. ఉన్నత విద్యా కార్యక్రమాలు
2. పాఠ్య పఠన కార్యక్రమాలు
3. సహపాఠ్య కార్యక్రమాలు
4. పాఠ్య ఉన్నత కార్యక్రమాలు

146. "కిండర్ గార్డెన్" అర్థం

1. పూల తోట
2. పశువుల తోట
3. శిశువుల తోట
4. పండ్లతోట

147. కాల్డ్‌వెల్ కుక్, గలిక్ అనే విద్యావేత్తలు కృషి చేసిన పద్ధతి

1. క్రీడా పద్ధతి
2. డాల్టన్ పద్ధతి
3. మాంటిస్సోరి పద్ధతి
4. చర్చా పద్ధతి

148. "మధురమైన భావమే కవిత్వం" అన్న వ్యక్తి

1. నార్లే
2. మార్లే
3. కార్లై
4. గార్లై

149. పద విభజనకు ప్రతి పదార్థానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ పద్యాన్ని బోధించే పద్ధతి

1. పూర్ణ పద్ధతి
2. ఖండ పద్ధతి
3. పూర్ణ ఖండ పద్ధతి
4. ఖండ పూర్ణ పద్ధతి

150. బోధన అభ్యసన ప్రక్రియ ద్వారా వచ్చే ఫలితాలను అంచనా వేయడమే

1. విషయ సప్రమాణత
2. అనుప్రయుక్తం
3. మూల్యాంకనం
4. ప్రాతిపదిక విషయపరిజ్ఞానం